క్లుప్తంగా

ఆదివాసీల ఆందోళన



వేమనపల్లిలో నిరసన తెలుపుతున్న జిల్లా అధ్యక్షుడు బాగాల రాజన్న, ఆదివాసీలు

వేమనపల్లి/భీమారం/పాతమంచిర్యాల/కోటపల్లి: వేమనపల్లి మండలం మంగెనపల్లిలో పెత్తందార్ల ఆగడాలకు బలైపోయిన నాయిని కన్నయ్య కుటుంబానికి న్యాయం చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాగాల రాజన్న, జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బోడెంకి చందు డిమాండ్ చేశారు. భీమారంలో, కోటపల్లి మండలం సర్వాయిపేటలో జాతీయ రహదారిపై ఆదివాసీ నాయకులతో కలిసి ఆందోళన చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు రాతిపెల్లి నగేశ్, సునీత, అనిల్, లక్ష్మి, ఎల్లక్క, జాకీర్, జిల్లా నాయకురాలు సిడం సమ్మక్క, ఐద్వా జిల్లా కార్యదర్శి సామల ఉమారాణి, నాయికపోడ్ జిల్లా ఉపాధ్యక్షుడు తైనేని రవి, లక్ష్మణ్, మేసినేని రవి, వెంకటి, శ్రీనివాస్, కేవీపీఎస్, డీవైఎఫ్ఐ మెడికల్ రిప్రజెంటేటివ్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినోద్‌ను కలిసిన బెల్లంపల్లి నాయకులు



ఎమ్మెల్యేతో కాంగ్రెస్ నాయకులు

బెల్లంపల్లి: బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌ను మంగళవారం పట్టణ కాంగ్రెస్ నాయకులు కలిశారు. ప్రత్యేక వాహనాల్లో హైదరాబాద్ వెళ్లి పలు సమస్యలపై ఎమ్మెల్యేతో చర్చించారు. బెల్లంపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలని, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చూడాలని తదితర సమస్యలను ఏకరువు పెట్టారు. ఆయా సమస్యల పరిష్కారానికి వినోద్ సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. సీనియర్ నాయకులు ఎం.సూరిబాబు, మల్లయ్య పార్టీ, ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని అభయం ఇచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం వార్డు కమిటీలపై ఏర్పాటు చేసిన 11మందితో కూడిన కమిటీని రద్దు చేసినట్లు ఎ మ్మెల్యే ప్రకటించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రిసోర్స్ పర్సన్‌కు దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాలఅర్బన్: ప్రాథమిక, ఉన్నత పాఠశాల స్థాయిలో సబ్జెక్టు రిసోర్స్ పర్సన్స్ నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఈవో యాదయ్య తెలిపారు. ప్రతీ మండలం నుంచి రిసోర్స్‌పర్సన్ల నియామకం ఉంటుందని, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 24లోపు జిల్లా విద్యాశాఖ కార్యాయలంలో దరఖాస్తు సమర్పించాలని పేర్కొన్నారు. వివరాలకు క్వాలిటీ కో–ఆర్డినేటర్ సత్యనారాయణమూర్తిని సంప్రదించాలని తెలిపారు.

నీటి సరఫరాకు చర్యలు



భూమిపూజ చేస్తున్న అధికారులు, నాయకులు

సాక్షి స్పందన

తాండూర్: మండలంలోని మాదారం టౌన్‌షిప్‌లో తాగునీటి సరఫరా కోసం యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయి. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యామ్నాయ చర్యలు ముమ్మరం చేసింది. రెండు నెలల నుంచి టౌన్‌షిప్‌లో నీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో గోలేటిలో రాస్తారోకో చేసి నీటి సమస్య తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఏరియా జీఎం విజయ్‌భాస్కర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు స్పందించిన జీఎం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో అధికారులు రెండు రోజుల నుంచి పనులు చేపట్టారు. సింగరేణి పైప్‌లైన్‌ను మిషన్‌భగీరథ పథకం పైపులైన్‌తో అనుసంధానం చేశారు. మూసివేతకు గురైన ఎంవీకే–2 గని ప్రాంతంలో స్థానిక నాయకులు, సింగరేణి, ప్రభుత్వ అధికారులు మంగళవారం కొత్తగా బోరు వేయడానికి భూమిపూజ చేశారు. డీసీసీ ఉపాధ్యక్షుడు సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.... నీటి సరఫరా కోసం శాశ్వత పరిష్కారం చూపుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సింగరేణి ఎస్టేట్ అధికారి సాగర్, డీజీఎం(సివిల్) మదీనా బాషా, పీవో మహేష్, అధికారి శ్రీనివాస్, డెప్యూటీ ఫారెస్ట్ రేంజ్ అధికారి తిరుపతి, నాయకులు పాల్గొన్నారు.

దండేపల్లి విద్యార్థుల హవా..!



శరణ్య



సాధి

దండేపల్లి: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో గ్రామీణ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. దండేపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీతో పాటు, లింగాపూర్ ఆదర్శ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. దండేపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరంలో 61మంది పరీక్ష రాయగా 33 మంది ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 115మందికి 80మంది ఉత్తీర్ణుల య్యారు. ద్వితీయ సంవత్సరంలో చెన్నవేని సాధి ఎంపీసీలో 936మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచారు. సాధికుమార్ 899, బైపీసీలో సరిత 815, తిరుమల 811మార్కులు సాధించారు. లింగాపూర్ ఆదర్శ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 73మందికి 61మంది పాసయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 103మందికి 82మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో బి.శరణ్య 943మార్కులు సాధించి కాలేజీ టాపర్‌గా నిలిచారు. ఎంపీసీలో నవ్య 887, అరుణ్‌కుమార్ 864, బైపీసీలో మానస 886మార్కులు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ శోభ, రమేష్, సిబ్బంది అభినందించారు.

సీవోఈలో 94.48శాతం ఉత్తీర్ణత

బెల్లంపల్లి: ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో బెల్లంపల్లి ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్(సీవోఈ) కళాశాల విద్యార్థులు 94.48శాతం ఉత్తీర్ణత సాధించారు. మంగళవారం ప్రకటించిన పరీక్ష ఫలితాల్లో సీవోఈ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడంలో వెనుకబడ్డారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 70మందికి గాను 68మంది విద్యార్థులు పాసయ్యారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు 75మందిలో 68మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్ ఫలితాల్లో ఎంపీసీలో చునార్కార్ సాయికుమార్ 983మార్కులు, బి.ప్రవీణ్‌కుమార్ 981మార్కులు సాధించారు. బైపీసీలో ఎం.కార్తీక్ 984 మార్కులు, సీ.హెచ్.నందకిశోర్ 974మార్కులతో సత్తాచాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో వై.మన్విత్ ఎంపీసీలో 462మార్కులు, జి.శంశాక్ 461మార్కులు, బైపీసీలో జె.పృథ్విరాజ్‌నాయక్ 440మార్కులకు 428మార్కులు, ఇప్ప శ్రీరామ్ 418మార్కులతో మెరిశారు. బెల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థునులు ఇంటర్మీడియెట్ పరీక్ష ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. మొత్తంగా 90శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ సెకండియర్ విద్యార్థులు 58మంది పరీక్షరాయగా వీరిలో 52మంది పాసయ్యారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 44మందికి గాను 38మంది విద్యార్థునులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వి.మల్లేశ్వరి, అక్షిత 1000మార్కులకు 983మార్కులు సాధించగా, బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి ఎస్.మానస 1000కి 988మార్కులు తెచ్చుకుని ప్రతిభ చాటారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బాలబాలికలు మెరుగైన మార్కులు తెచ్చారని ప్రత్యేక అధికారి రజిత ప్రకటించారు.

ఇంటర్‌లో విద్యార్థుల సత్తా..!

- రాష్ట్ర, జిల్లా స్థాయిలో ర్యాంకులు
- అభినందించిన అధ్యాపకులు, తల్లిదండ్రులు

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు మంగళవారం వెలువడగా విద్యార్థులు సత్తాచాటారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో రాణించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అధ్యాపకులు, తల్లిదండ్రులు, అధికారులు అభినందించారు.



కలవేణి ఆశ్రిత



వెలగండుల శ్రీనిధి



ఆఫ్రీన్



ఐ. శృతి



జీ. సుధాకర్



కే. వెన్నెల

‘మిమ్స్’ ప్రభంజనం

మంచిర్యాలఅర్బన్: ఇంటర్ ఫలితాల్లో మిమ్స్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో 470మార్కులకు గాను కే.ఆశ్రిత 467, వి.శ్రీనిధి 467/470, బి.మైత్రి 466/470, బి.మనోజ్ 466/470, జీ.అరుణ శ్రీ 466/470, బి.రాహుల్ 465/470, యం.సంజయ్ 465/470, బైపీసీ మొదటి సంవత్సరంలో ఆఫ్రీన్ 436/440, యం.హిమవర్షిణి 434/440, సీఈసీ మొదటి సంవత్సరం ముమీన 489/500, జీ.వైష్ణవి 486/500, డి.అభిషేక్ 486/500, ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో ఐ.శృతి 992/1000, ఎస్.ఆశ్రిత 990/1000, కే.జశ్వంత్ 988/1000, వి.ఆస్మిత 988/1000, కే.సమన్విత 985/1000, బి.సాయితేజ 982/1000, టి.భవాని 980/1000, బైపీసీ ద్వితీయ సంవత్సరం జీ.సుధాకర్ 984/1000, కే.వెన్నెల 982/1000, యండి షాహెద సిద్దిక 981/1000, సీఈసీ ద్వితీయ సంవత్సరం ఏ.సాక్షి 969/1000, ఆర్.స్పందన 965/1000 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన వారిని కళాశాల కరస్పాండెంట్ టి.శ్రీనివాస్ రాజు, డైరెక్టర్లు ఉపేందర్ రెడ్డి, శ్రీధర్ రావు, విజయ్‌కుమార్, ప్రిన్సిపాల్ శైలజారావులు, అధ్యాపక బృందం అభినందించారు.



ఎం. శివ నందిని



సీహెచ్. వాగ్దేవి



కే. ఆశ్రయ



ఎ. రాజేష్



ఎం. మనోజ్ఞ



డి. రంజిత్

‘ఎస్ఆర్ఆర్’ కళాశాల జయకేతనం

మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియెట్ ఫలితాల్లో జయకేతనం ఎగురవేశారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో శివ నందిని 463/470, కే.వైష్ణవి 461/470, ఎం.అవిష్కర్ 460/470, బైపీసీ విభాగంలో కే.ఆశ్రయ 429/440, టి.దివ్య 426/440, ఎం.అమూల్య 419/440, సీఈసీ విభాగంలో ఎ.రాజేష్ 490/500, కే.అక్షయ 486/500, ఆర్.శృతి 471/500మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో సీహెచ్ వాగ్దేవి 988/1000, ఏ.సాయి దివ్య 987/1000, జీ ఆశ్వల 982/1000, బి.శృతి 981/1000, బైపీసీ విభాగంలో ఎం మనోజ్ఞ 982/1000, పీ.సాకేత్ రామ్ 974/1000, సీఈసీ విభాగంలో డి.రంజిత్ 979/1000, సీహెచ్ సాయి మాధవి 933/1000, డి.శివాని 930/1000 మార్కులను సాధించారు. రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్, చైర్మన్, డైరెక్టర్లు, అధ్యాపక బృందం అభినందించారు.

మోడల్ కళాశాలల ప్రభంజనం

కోటపల్లి: కోటపల్లి మోడల్ కళాశాల ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బైపీసీలో పాలిక సామ్యశ్రీ 984మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా నిలిచింది. హర్షిత 928మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. ఎంపీసీలో పూజిత 943మార్కులతో కళాశాల టాపర్‌గా నిలువగా 928మార్కులతో ఆశీష్ రెండోస్థానంలో నిలిచాడు. మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 464మార్కులతో విష్ణు మండల టాపర్‌గా నిలిచాడు.

మందమర్రిరూరల్: స్థానిక మోడల్ స్కూల్లో ద్వితీయ సంవత్సరంలో 94.2శాతం, మొదటి సంవత్సరంలో 83శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో జీ.అనూష 987/1000, బైపీసీలో పి.వైశాలి 986/1000, సీఈసీలో ప్రతిమదేవి 932/1000 మార్కులు సాదించారు. ఫస్టియర్ ఎంపీసీలో జీ.వర్షిణి 460/470, బైపీసీలో పీ.హాసిని 414/440, సీఈసీలో బీ.శ్రీనిధి 461/500 మార్కులు సాధించారు.

కాసిపేట: స్థానిక మోడల్‌స్కూల్లో బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 978మార్కులతో గాజుల వనిత కాలేజీ టాపర్‌గా నిలవగా, షేక్ షాహీన్ 942మార్కులు, జక్కుల అక్షిత 904మార్కులు సాధించారు. ఎంపీసీలో కొలిపాక రమ్య 917మార్కులు, ఎస్.స్పూర్తి 897మార్కులు, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో కొమ్మల స్వతంత్ర్య 470మార్కులకు 467మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. సీఈసీలో సౌమ్య 434మార్కులు సాధించింది. ద్వితీయ సంవత్సరంలో 95మందికి 89మంది ఉత్తీర్ణతతో 93.7శాతం ఉత్తీర్ణత సాధించగా, ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 99మందికి 72మంది 73.73శాతం సాధించారు.

మంచిర్యాలఅర్బన్: స్థానిక మోడల్‌స్కూల్, కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రిష్మిత (ఎంపీసీ) 470మార్కులకుగాను 465, సుస్మిత (సీఈసీ) 500మార్కులకుగాను 480, హన్సిక (బైపీసీ)లో 440మార్కులకుగాను 418మార్కులు సాధించి సత్తాచాటినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ బుచ్చన్న తెలిపారు. స్థానిక ఎస్సీ కళాశాల బాలికల వసతిగృహ విద్యార్థినులు సత్తాచాటారు. వ్యవసాయ కుటుంబానికి చెందిన సామ్య ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000/956మార్కులు, ఎంపీహెచ్‌డబ్ల్యూ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని నాగమణి 1000/982మార్కులు సాధించినట్లు వసతి గృహ సంక్షేమాధికారి చందన తెలిపారు.



సామ్యశ్రీ



హర్షిత



విష్ణు



రిస్మిత



సుస్మిత



హన్సిక

రాణించిన కేజీబీవీ విద్యార్థులు



మౌనిక



శ్రీలేఖ

చెన్నూర్: చెన్నూర్ కస్తూరిబా కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాణించారు. ద్వితీయ సంవత్సరానికి చెందిన 39మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 35మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. బైపీసీ విద్యార్థి ఏ.మౌనిక 975, జాడి శ్రీలేఖ 964, ఎస్.సులోచన 962, ఎంపీసీలో అనూష 935సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 42మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 29మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ సంవత్సరం బైపీసీలో ఎం.రస్మిత 406, ఎంపీసీలో 445, ఐ.రస్మిత 431మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ పరీక్షల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సుమలత, అధ్యాపకులు అభినందించారు.

‘ఆల్ఫోర్స్’ సంబురాలు



శ్రీరాంపూర్: ఇంటర్ ఫలితాల్లో ఆల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్ర ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించడంపై వీ నరేందర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. మల్లెత్తుల రాజేంద్రపాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రయాణికులకు మిఠాయిలు పంచారు.

జైపూర్‌లో విజయదుందుభి..!

జైపూర్: మండల కేంద్రంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాలతో పాటు కస్తూర్బాగాంధీ విద్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. జైపూర్ గురుకులం ఎంపీసీ రెండో సంవత్సరంలో పి.జశ్వంత్ 957, బైపీసీలో టి.దీక్షిత్ 929, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టి.శ్రీరామ్ 443, బైపీసీలో జి.అరుణ్‌తేజ 415 మార్కులు సాధించారు.

మొత్తంగా 98శాతం ఉత్తీర్ణత సాధించారు. వొకేషన్ కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో ఎం.హరీశ్ 972, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.విష్ణు 462 మార్కులు సాధించారు. మొత్తంగా 100శాతం ఉత్తీర్ణత సాధించారు. జైపూర్ కస్తూర్బా గాంధీ రెండో సంత్సరం ఎంపీసీలో వి.అఖిల 968, బైపీసీలో వి.కీర్తన 968, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో యూ.చందనగౌరి 462, జె.సంధ్యారాణి 462, బైపీసీలో డి.వైష్ణవి 416మార్కులు సాధించగా మొత్తంగా 97శాతం ఉత్తీర్ణత సాధించారు. జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండో సంవత్సరం ఎంపీసీలో జె.క్రాంతి 866, బైపీసీలో బి.గంగోత్రి 950, సీఈసీలో జె.రేశ్వంత్‌కుమార్ 638, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో కె.విశాంత్ 401, బైపీసీలో బి.అఖిల్ 290, సీఈసీలో బి.ప్రణీత్‌వర్మ 361మార్కులు సాధించగా ప్రథమ సంవత్సరంలో 48శాతం, రెండో సంవత్సరంలో 68శాతం ఉత్తీర్ణత సాధించారు.

మెరిసిన జన్నారం విద్యార్థులు



శ్రీ హర్షవర్ధిని



ఆకాశ్



నేహ తమన్న



రంగు స్పందన

జన్నారం: ఇంటర్ ఫలితాల్లో జన్నారం ప్రభుత్వ కళాశాల, కరిమల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన శ్రీ హర్షవర్ధిని బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు 960మార్కులు, సంజన ఎంపీసీలో 935మార్కులు సాధించినట్లు ఇన్‌చార్జి కరుణాకర్ తెలిపారు. రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాలకు చెందిన మోవారి ఆకాశ్ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470మార్కులకు గాను 460మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణ్ తెలిపారు. నేహా తమన్నా ఇంటర్ బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000మార్కులకు గాను 978మార్కులు, రంగు స్పందన 970మార్కులు, నేరటి సుజన్య 970మార్కులు, సుహన మహేక్ 950, అదిబా ఖానమ్ 949, ఎంపీసీలో కడార్ల ప్రమోద్ 943, మరో ఆరుగురు జిల్లా స్థాయి ర్యాంకులు సాధించినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ చంద్రశేఖర్, కరస్పాండెంట్ సంపత్ అభినందించారు.



సుహన మహేక్



అదిబా ఖానమ్

గురుకుల విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లిరూరల్: స్థానిక గురుకుల బాలుర జూనియర్ కళాశాల ప్రథమ సంవత్సరంలో 69 మంది విద్యార్థులకు గాను 67మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో ఆర్.సాయి మాధవ్ 470/464మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, జె.అభిలాష్, బి.సాయి అఖిల్ 462మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో 440మార్కులకు గాను ఎం.అశోక్ 429మార్కులు, ఎం.రేవంత్ 425, ఐ.శుషాంత్ 424మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 46మంది విద్యార్థులు పరీక్షలు రాసి అందరూ పాసై 100శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో 1000మార్కులకు గాను బి.శ్రావణ్ కుమార్ 990మార్కులతో టాపర్‌గా నిలిచారు. కె.విప్లవ్ కుమార్ 985మార్కులతో ద్వితీయ స్థానం, ఎం.జయంత్ 983తో తృతీయ స్థానంలో నిలిచారు. బైపీసీలో పి.ధనుష్ 973తో ప్రథమ స్థానం, సీ.హెచ్.నరేష్ 969, సి.నితీష్ 966మార్కులు సాధించారు.

మే 20న దేశవ్యాప్త సమ్మె

బెల్లంపల్లి: మే 20న దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి తెలిపారు. బెల్లంపల్లి పట్టణ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అసంఘటిత రంగంలో పని చేస్తున్న కార్మికులకు హక్కులు కల్పించాలని, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలనే తదితర డిమాండ్‌లతో దేశవ్యాప్త సమ్మె చేయనున్నట్లు తెలిపారు. సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో బెల్లంపల్లి మండల కన్వీనర్ దేవదాస్ పాల్గొన్నారు.

తొలగింపు పనులు వాయిదా

మందమర్రిరూరల్: పట్టణంలోని మార్కెట్‌లోని వ్యాపార సముదాయాల ముందు మున్సిపాలిటీ నిధులతో నిర్మించిన కాలువపై కొందరు వ్యాపారులు అక్రమ నిర్మాణాలు చేపట్టారు. అక్రమ నిర్మాణదారులకు పలుమార్లు నోటీసులు జారీ చేసినా పట్టించుకోలేదు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది మంగళవారం ఉదయం అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం జేసీబీతో వెళ్లగా వ్యాపారులు వారం రోజుల గడువు కావాలని, కాలువపై అక్రమ నిర్మాణాలుంటే తొలగించుకుంటామని కమిషనర్‌కు చెప్పడంతో తొలగింపు పనులు వాయిదా వేశారు.

అనైతిక విధానాలతో వైద్యం చేయొద్దు

మంచిర్యాలటౌన్: వైద్యులు అనైతిక విధానాలతో వైద్యం చేస్తే రోగులకు ఇబ్బందులు తప్పవని, ఇది చట్ట ప్రకారంగా తప్పని టీజీఎంసీ కౌన్సిల్ సభ్యులు ఎగ్గన శ్రీనివాస్ అన్నారు. మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు టీజీఎంసీ సభ్యులు, రాష్ట్ర ఇతికల్ కమిటీ సభ్యులు నకిలీ విద్యావ్యవస్థ వల్ల ప్రజా ఆరోగ్యంపై పడుతున్న దుష్ప్రభావాలను వివరించి, వైద్యులకు టీజీఎంసీ కౌన్సిల్ అన్ని విధాలుగా సహకరిస్తుందని, ఎవరైనా అనైతిక చర్యలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు.

సంక్షిప్త వార్తలు

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

నెన్నెల: గుండెపోటుతో మృతి చెందిన నెన్నెల రిపోర్టర్ రేణికుంట్ల వెంకటేశ్వర్లు కుటుంబానికి టీయూడబ్ల్యూజే, ఐజేయూ నాయకులు మంగళవారం రూ.34,500 ఆర్థిక సాయం అందజేశారు. నెన్నెలలో మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టీయూడబ్ల్యూజే, ఐజేయూ జిల్లా అధ్యక్షుడు డేగ సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రూపిరెడ్డి ప్రకాశ్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, సాక్షి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆకుల రాజు, మండల రిపోర్టర్లు పాల్గొన్నారు.

గనులపై టీబీజీకేఎస్ నిరసన

జైపూర్/శ్రీరాంపూర్: కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం టీబీజీకేఎస్ నాయకులు ఆ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, నూతన బొగ్గు గనుల ఏర్పాటు, సంక్షేమ చర్యలు విస్తృతపర్చాలని అన్ని గనులు, డిపార్టుమెంట్‌లపై నిరసనలు తెలిపి అనంతరం మేనేజర్లకు వినతిపత్రాలు సమర్పించారు. ఆ యూనియన్ కేంద్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, బ్రాంచీ ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, టీబీజీకేఎస్ జాయింట్ సెక్రెటరీ పానుగంటి సత్తయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అన్వేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్ట్రక్చరల్ సమావేశంలో పలు డిమాండ్లు

శ్రీరాంపూర్: గుర్తింపు సంఘం ఏఐటీయూసీకి, యాజమాన్యానికి మధ్య ఏరియా స్థాయి స్ట్రక్చరల్ సమావేశం జీఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం జీఎం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచీ కార్యదర్శి షేక్ బాజీసైదా, ఇతర ప్రతినిధులు పాల్గొని కార్మికుల డిమాండ్లను యాజమాన్యం ముందు చర్చకు పెట్టారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించినటుల్ నేతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఓటుజీఎం సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, యూనియన్ ప్రతినిధులు మోత్కూరు కొమురయ్య, రాచర్ల చంద్రమోహన్, భద్రి బుచ్చయ్య, ప్రసాద్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే

బెల్లంపల్లిరూరల్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాల కోసం అధికారులు సర్వే చేపట్టారు. మండలంలోని చాకేపల్లిలో మంగళవారం మండల ప్రత్యేక అధికారి, బెల్లంపల్లి ఆర్డీవో పి.హరికృష్ణ, ఎంపీడీవో ఆర్.మహేందర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నివాసాలను పరిశీలించి, లబ్ధిదారుల ప్రస్తుత స్థితిగతులు, ధృవీకరణ పత్రాలను తనిఖీ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధిచేకూరేలా చూస్తామన్నారు. కార్యదర్శి తపస్ కుమార్, సిబ్బంది ఉన్నారు.

పెళ్లిరోజు తెల్లారే.. ఆగిన గుండె!

- హార్ట్‌స్ట్రోక్‌తో సింగరేణి రిటైర్డ్ కార్మికుడి మృతి
- ఇంట్లో పనిచేసుకుంటూ కుప్పకూలిన అర్జున్



దూట అర్జున్ (ఫైల్)

నస్పూర్: ఆయన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు. ఏడాది క్రితమే ఉద్యోగ విరమణ చేశారు. మిగితా జీవితం పిల్లలు, మనుమలు, మనుమరాళ్లతో ప్రశాంతంగా గడుపుదామనుకున్నాడు. ఏడాదిగా హాయిగా విశ్రాంత జీవనం సాగుతోంది. ఈ క్రమంలో సోమవారం(ఏప్రిల్ 21న) కుటుంబ సభ్యుల మధ్య పెళ్లి రోజు జరుపుకున్నాడు. మరుసటిరోజు ఇంట్లో పనిచేస్తూ కుప్పకూలాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం.. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రాంపూర్ ఆదర్శనగర్‌కు చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు దూట అర్జున్ (63) గుండెపోటుతో మృతి చెందారు. మంగళవారం ఉదయం ఇంటి వద్ద పనులు చేస్తుండగా అకస్మాత్తుగా కిందపడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికుల సాయంతో మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. అర్జున్‌కు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. అర్జున్ ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

మే డే ఘనంగా నిర్వహించాలి

పాతమంచిర్యాల: జిల్లాలో మే డేను ఘనంగా నిర్వహించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి.బ్రహ్మానందం అన్నారు. మార్క్స్ భవన్‌లో మంగళవారం ఐఎఫ్‌టీయూ జిల్లా సమావేశం నిర్వహించారు.